01ATP20_01ATP20.qxd 20-01-2026 PM 11:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 21 జనవరి 2026 పేజీలు : 04

సర్వేల చక్రబంధంలో సచివాలయ వ్యవస్థ

- విశ్రాంతి లేని విధులు అంతులేని సర్వేలు
- పదుల సంఖ్యల సర్వేలతో సచివాలయ సిబ్బంది ఉక్కిరిబిక్కిరి
- పని ఒత్తిడి తగ్గించాలని కోరుతున్న సచివాలయ ఉద్యోగులు

హిందూపురం టౌన్ జనవరి 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ఇప్పుడు సర్వేల సుడిగుండంలో చిక్కుకుంది. ప్రజలకు తక్షణ సేవలు అందించడమే లక్ష్యంగా ఏర్పడిన ఈ వ్యవస్థ, ఇప్పుడు కేవలం డేటా సేకరణకే పరిమితమవుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వరుసగా వస్తున్న సర్వేలు, అంతులేని యాప్ అప్‌లోడ్లతో సచివాలయ ఉద్యోగులు తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్నారు. ఇందుకు ఉదాహరనే హిందూపురం 10 వ వార్డు సచివాలయంలో రమణ అనే సచివాలయ ఉద్యోగి ఇటీవల పని ఒత్తిడికి లోనై సచివాలయం సిబ్బంది అంతా భోజన విరామానికి వెళ్లిన సమయంలో రమణ సచివాలయంలోనే స్పృహ తప్పి కుప్పకూలిపోయాడు, చాలాసేపటికి సచివాలయంలో పని నిమిత్తం అక్కడికి వచ్చిన ప్రజలు పడిపోయిన ఉద్యోగిని గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పని ఒత్తిడి పెరగడంతోనే ఇలా జరిగిందని వైద్యులు నిర్ధారించి విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల సచివాలయ ఉద్యోగులు పని ఒత్తిడికి లోనై ప్రాణాలు విడిచిన సంఘటనలు కూడా జరిగాయి. ప్రతిరోజు జిల్లా అధికారి నుండి కిందిస్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ కాన్ఫరెన్స్ లలో ఉద్యోగులను మరింత పని ఒత్తిడికి గురి చేస్తున్నారని ఉద్యోగులు అంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వం చెప్పిన ఫ్యామిలీ సర్వేల నిర్వహణలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లగా మీకు వివరాలు ఎందుకు ఇవ్వాలి అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారని, వివరాలు సేకరించకపోతే మీరు పని చేయడం లేదని ఉన్నతాధికారులు ఆదేశాలు పాటించలేక పూర్తిస్థాయిలో సర్వేలు సేకరించలేక మానసిక వత్తడికి లోనవుతున్నట్టు ఉద్యోగులు బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ప్రభుత్వం విభిన్న రకాల సర్వేలను ఒకేసారి ప్రవేశపెట్టడంతో ఉద్యోగులపై పని భారం పెరిగిందని సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి కేటాయించిన లక్ష్యాలు చూస్తుంటే ఆశ్చర్యం కలగక మానదు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వెరిఫికేషన్ నుంచి పారిశుద్ధం, విద్యుత్, సామాజిక తనిఖీల వరకు దాదాపు పదుల సంఖ్యలో సర్వేలు ఒక్కొక్కరిపై వేస్తున్నారు. దీనికి తోడు సాంకేతిక ఇబ్బందులు తోడవుతున్నాయి. సర్వర్లు మొరాయించడం, నెట్‌వర్క్ సిగ్నల్స్ అందకపోవడంతో క్షేత్రస్థాయిలో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. టార్గెట్లు పూర్తికాకపోతే ఉన్నతాధికారుల నుంచి వస్తున్న మెమోలు, వేతనాల్లో కోతలు ఉద్యోగులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. సర్వేల సునామీ వల్ల సచివాలయాల్లో అందాల్సిన సాధారణ సేవలు కుంటుపడుతున్నాయి. ధృవీకరణ పత్రాలు, ఇతర పౌర సేవల కోసం కార్యాలయాలకు వస్తున్న సామాన్య ప్రజలకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిబ్బంది అంతా సర్వేల పేరుతో బయట ఉండటంతో సచివాలయాలు వెలవెలబోతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సర్వేల భారాన్ని తగ్గించి, సచివాలయ వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించాలని సచివాలయ ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

2029 ఎన్నికలకు ముందే కృష్ణా జలాలతో

బీటీపీ- కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌కు సాగునీటితో జలకళ

- గత ఐదేళ్లు రైతులకు పరిహారం ఇవ్వక పోవడంతో పనులు ఆగిపోయాయి.
- జగన్ పరిహారం ఇస్తామని చెప్పి పట్టించుకోలేదు.
- కృష్ణా జలాలు వస్తే 114 చెరువులతో పాటు, కుందుర్పి మండలం జంబగుంపల వద్ద రిజర్వాయర్ ఏర్పాటుతో నీటి కొరత లేని నియోజకవర్గంగా కళ్యాణదుర్గం
- రైతులు స్వచ్ఛందంగా కాలువకు భూములు ఇవ్వడం హర్షనీయం

మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జనవరి 20 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం పొబ్బర్లపల్లి సమీపంలో గత ఏడాది జులై 5న బీటీపీ కాలువ పునఃప్రారంభించి, ఇప్పటి వరకు జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలిస్తూనే, ఎదురువుతున్న ఇబ్బందులను అధిగమించి, మరింత వేగంగా పనులు జరిగేందుకు ప్రభుత్వం చెల్లించాల్సిన పరిహారాన్ని వీలైనంత త్వరగా ఇచ్చేలా ప్రతిపాదనలు పంపేందుకు కాలువ పనులను పరిశీలించారు. స్థానిక రైతులు, టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మంగళవారం పర్యటించారు. సంబంధిత ఇంజనీయర్లతో వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత ఐదేళ్లు జగన్ రెండు సార్లు రాయదుర్గం, కళ్యాణదుర్గంలో రైతు దినోత్సవాలకు వచ్చి రెండు నెలల్లో రైతులకు పరిహారం అందిస్తామని, మరోసారి వెళ్లిన వెంటనే భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇస్తానని మాట ఇచ్చి మడమ తిప్పాడన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన ఉషాశ్రీ చరణ్ భూదందాలు, కబ్జాలు, అక్రమ సంపాదనపైనే దృష్టి పెట్టి బీటీపీ ప్రాజెక్ట్ ను గాలికి వదిలేసిందన్నారు. తాము చేస్తున్న పనులను చూసి రైతులు స్వచ్ఛందంగా భూముల్లో కాలువ తవ్వేందుకు అంగీకరిస్తున్నారంటే, ఈ ప్రాంతానికి నీటి ప్రాధాన్యత ఎంతుందో అర్థం చేసుకుని, ముఖ్యమంత్రి దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లి పనులు ప్రారంభించామన్నారు. కాంట్రాక్ట్ సంస్థ ఎస్సార్సీ సంస్థ ముందుకు వచ్చి కాలువ నిర్మాణపు పనులను చేస్తోందన్నారు. కృష్ణా జలాలు వస్తే రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాలు పూర్తి స్థాయిలో హార్టికల్చర్ హబ్ గా తయారై దేశంలోనే అత్యంత నాణ్యమైన పంట ఉత్పత్తులు పండిస్తారని అన్నారు. కాలువ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రెండు మండలాల్లో ఉన్న 22 వేల ఎకరాలకు సాగునీరు అందుతాయని, అంతే కాకుండా బోరు బావులు రీచార్జ్ అయి రైతులు పంటలు పండించుకుని వలసల నుండి రైతులు విముక్తి పొందుతారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా 2029 లోగా కృష్ణా జలాలతో బీటీపీతో పాటు కళ్యాణదుర్గం 114 చెరువులను సాగునీటితో నింపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం రాయి దుర్గం నియోజకవర్గాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాలువల నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న కళ్యాణ్దుర్గం రాయదుర్గం ఎమ్మెల్యేలు సురేంద్రబాబు కాలవ శ్రీనివాసులు

భైరవానితిప్ప పునర్నిర్మాత,జలప్రధాత చంద్రబాబే

సమావేశంలో ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

- రెండు కరువు దుర్గాల అభివృద్ధి కోసం కాలవ శ్రీనివాసులు ముందుంటారు
- బీటీపీకి నీళ్లు వచ్చిన రోజే రైతులతో సన్మానం స్వీకరిస్తాం
- కళ్యాణదుర్గం,రాయదుర్గం ఎమ్మెల్యేలు సురేంద్రబాబు కాలవ శ్రీనివాసులు

కళ్యాణదుర్గం, జనవరి 20 ప్రభాతవార్త

ఎన్నికలలో కళ్యాణదుర్గం ప్రజలకు ప్రధాన హామీగా బి టి పి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీని ప్రజలు ఎంతో విశ్వసించి ఎన్నికలలో అఖండ విజయాన్ని చేకూర్చారని కళ్యాణదుర్గం ప్రజల రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మండలంలోని ఒంటిమిద్దె, బోరంపల్లి గ్రామాల వద్ద సాగుతున్న కాలువ నిర్మాణపు పనులను టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులతో కలసి పరిశీలించిన అనంతరం కళ్యాణదుర్గం ప్రజా వేదికలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఏ గ్రామానికి వెళ్లిన బీటీపీకి నీళ్లు కావాలని రైతులు ప్రజలు కోరారని, తాను కూడా రైతు కుటుంబం నుండి వచ్చినందున రైతుల కష్టాలు తెలుసన్నారు. నిర్మాణం కోసం ముఖ్యమంత్రి తో పాటు నారా లోకేష్ బాబు నిమ్మల రామానాయుడు దృష్టికి కూడా పలుమార్లు తీసుకువెళ్లి మిధుల మంజూరు కోసం కృషిచేసిన వైనాన్ని వివరించారు. కాలువ నిర్మాణ పనులను తమ సంస్థకు చెందిన ఎస్ఆర్సి కాంట్రాక్టు తీసుకుందని, కంపెనీకి లాభం రాకపోయినా రైతుల కోసం పనిచేస్తున్నట్లు హర్షధ్వనాల మధ్య పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ సంవత్సర ములోనే బీటీపీ కాలువపై ఫోకస్ పెడతామని హామీ ఇచ్చారని అన్నారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో 114 చెరువులకు సాగునీరు నింపగలిగితే భూగర్భ జలాలు అభివృద్ధి చెంది వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. దీనికి తోడు కుందుర్పి మండలం జంబగుంపల వద్ద రిజర్వాయర్ కట్టగలిగితే ఈ ప్రాంతం హార్టికల్చర్ హబ్ గా ఎదుగుతుంద న్నారు. కళ్యాణదుర్గం రాయదుర్గం రెండు నియోజకవర్ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీరు తాగునీరుతితో సస్యశ్యామలం అవుతాయని అభిప్రాయపడ్డారు. సాగునీటితో పాటు కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి సాగుతోందని అన్నారు. 24 రోడ్లు నియోజకవర్గానికి మంజూరయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సిమెంటు రోడ్లు సాగునీటి సమస్యల పరిష్కారం కోసం మినరల్ వాటర్ ప్లాంట్ తో పాటు బోరు బావులు కూడా తవ్వించి తాగునీటి సమస్య లేకుండా కృషి సాగుతుందన్నారు. ఏది ఏమైనా బి టి పి కాలువల నిర్మాణం కోసం రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు సహకారంతో 30 సంవత్సరాలుగా బీటీపీ ప్రాజెక్టు అరకొర నీటితో రైతులకు అవసరమైన నీటిని ఇవ్వలేక పోయిన వైనానికి సమాధానంగా కృష్ణాజిల్లాలను ఎత్తి పోతల ద్వారా కళ్యాణదుర్గం రాయ దుర్గం రెండు నియోజకవర్గాలకు తీసుకురావడం విజన్ నాయకుడు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రైతులు రెండు దుర్గాల ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, కాలువ శ్రీనివాసులను శాలువులతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

జల ప్రదాతలను సన్మానిస్తున్న రైతులు,ప్రజలు

న్యాయ శాస్త్ర విద్యార్థిని భావన ఆత్మహత్య

అనంతపురం, జనవరి 20, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం నగరంలోని విజయనగర లా కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న భవాని(22) అను విద్యార్థి ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు చేసుకున్నట్లు సమాచారం. ప్రేమ వివారాలే కారణం అయి ఉండవచ్చని పోలీసు వర్గాల అనుమానిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు పక్కాగా తెలియాల్సి ఉంది. రాప్తాడు మండలం గొల్లపల్లికి చెందిన భవాని ను అనంతపురంలోని హాస్టల్ వద్ద రెండు రోజుల క్రితమే తండ్రి మల్లికార్జున వదిలి వెళ్ళినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.. అశోక్ నగర్ లో ఉన్న ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ భవాని కాలేజీకి వెళ్లి వచ్చేది. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు గదిలోని తోటి స్నేహితులతో కలిసి భోజనం చేసి అనంతరం గదిలోకి వెళ్లినట్లు తోటి విద్యార్థులు తెలిపారు. భవాని ఎంతసేపటికి గది తలుపులు తీయకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే భవాని గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. భవాని ఆత్మహత్యతో తల్లిదండ్రులతోపాటు తోటి లా విద్యార్థులు విషాదంలో మునిగిపోయారు.

ఆత్మహత్య చేసుకున్న లా విద్యార్థిని భవాని

ఇవేమి నాశిరకం పనులు బాబోయ్..!

- చేతితో పగులుతున్న సిమెంట్ బ్రిక్స్
- పని వేళల్లో పర్యవేక్షణ లోపం
- పర్సంటేజీలకే తలొగ్గిన అధికారులు
- ఇలాగే నిర్మాణం చేపడితే కూలడం గ్యారంటీ
- ప్రజల సొమ్మునీ అప్పనంగా కాజేస్తున్న కాంట్రాక్టర్లు
- పబ్లిక్‌గా దందా చేస్తున్నా పట్టించుకోని అధికారులు

నాసిరకంగా జరుగుతున్న హాస్టల్ పనులు

కనేకల్లు జనవరి 20 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రం నందు కనేకల్ రాయదుర్గం ప్రధాన రహదారికి అనుకొని నిర్మిస్తున్న ఎస్సీ హాస్టల్ నూతన నిర్మాణం పనులు చాలా అధ్వానంగా నాసిరకంగా జరుగుతున్న అధికారులు మాత్రం సూచి చూడనట్లు వ్యవహరిస్తూ ఉన్నారని పర్సెంటేజ్ ఇస్తే చాలు ఎలా నాసిరకంగా నిర్మాణం చేపట్టిన పట్టించుకోరని మండల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. సిమెంట్ ఇటుకలు నాసిరకంగా చేత్తో పట్టుకొని పగలగొట్టే అద్వాన స్థితిలో ఉన్నాయి వీటినే కాంట్రాక్టర్లు ఆదాయమే ప్రధాన అవధిగా అలవర్చుకున్న కట్టడం వలన కోట్లలో ప్రజల సొమ్ము ఖర్చుపెట్టి కట్టిన హాస్టల్ భవనం కొద్ది రోజులకే నేలకు దిగబడడం గోడలు చీలడం జరుగుతున్నాయి. గతంలో కోటలో ఖర్చుపెట్టి హెచ్ ఎల్ సి బిల్డింగు నిర్మాణం చేసిన సంవత్సరానికే కోలడానికి సిద్ధంగా ఉంది. ఈ భవనం లో హెచ్ ఎల్ సి అధికారులు ఒక్కరోజు కూడా ఈ భవనములో పాలన చేసిన దాఖలా లేవు కోట్ల రూపాయలకు ఖర్చుపెట్టి నిర్మించిన ఈ భవనం సెటిల్ ఆడకొనడానికి మరియు అసంఘాయిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఇలాగే నూతనంగా నిర్మించిన వెలుగు కూడా గోడలు పగుళ్లు చీలి గోడలకు కూలడానికి సిద్ధంగా ఉంది. ఇన్ని భవనాలు ప్రధాన సాక్ష్యంగా కనపడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఎస్సీ హాస్టల్ నిర్మాణానికి వాడుతున్న సిమెంట్ ఇటుకలు నాసిరకంగా ఉండడం వలన ఆర్డినరీ సిమెంట్ వాడడం వలన చిప్స్ వేపకపోవడం వలన క్యూరింగు సరిగా కాలేకపోవడం వలన ఇటుకలు పూర్తిగా నాశనగంగా తయారైన వాడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని తెలుస్తుంది. ఈ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కూ పెద్ద ఎత్తున రాజకీయ పలకబడి ఉండడం వలన అధికారులు ఎవరు భవన నిర్మాణం దరిదాపులకు కూడా రావడంలేదని వచ్చిన నోరు మెదపడం లేదని స్థానికులు వాపోయారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం వారి అభ్యున్నత కోసం కోట్ల ఖర్చుపెట్టి నిర్మాణం చేపడుతున్న. డబ్బే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న కొందరు కాంట్రాక్టర్లు అధికారుల వలన ప్రజా సంక్షేమ కోసం చేపడుతున్న ప్రభుత్వ పనులకు హార్డ్ కట్టు వేయడం జరుగుతుంది. ఈ నిర్మాణం ఇలాగే కొనసాగితే కూలడం గ్యారెంటీ అని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరిచి ప్రధాన రోడ్డు పక్కన ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణమును పరిశీలించి నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు

లక్ష్యాల సాధనకు శాఖల సమన్వయం కీలకం

- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయిజిల్లా, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా అభివృద్ధి లక్ష్యాల సాధనకు శాఖల సమన్వయం కీలకమని, అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, డీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈలు, ఏఈఈలు, డీడబ్ల్యూఎంఏ ఏపీడీలు, ఏపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖలకు సంబంధించి పీజీఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజలు పెట్టే ప్రతి అర్జీకి బాధ్యతతో స్పందిస్తూ నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లాకు సంబంధించి వెలువడుతున్న ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి, వాస్తవాలను స్పష్టంగా ప్రజలకు తెలియజేయడం ద్వారా సానుకూల ప్రజాభిప్రాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారుల సామర్థ్యాభివృద్ధికి ఐగాట్ కర్మయోగి ప్లాట్‌ఫాం ద్వారా శిక్షణ కోర్సులను పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ, డీడబ్ల్యూఎంఏ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలకు సంబంధించి జనవరి 24న నిర్వహించనున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా పటిష్టంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే మన పల్లె - మన నీరు, జల్ సంచయ్ జన భాగిదారి 2.0 కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాలలో నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సులు పూర్తిస్థాయిలో వినియోగంలో ఉండేలా పర్యవేక్షణ పెంచాలని, జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందేలా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం ద్వారా ఎన్ని దరఖాస్తులు అందాయి, ఎన్ని పరిష్కరించారు? అన్న వివరాలను మండల, డివిజన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ, సవరణలు, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జీఎస్‌డబ్ల్యూఎస్ పరిధిలో బయోమెట్రిక్ హాజరు ఇన్‌అవుట్ తప్పనిసరిగా అమలు చేయాలని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఎఫ్‌బీఎంఎస్ ను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే పౌరుల ఈకేవైసీ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, కౌశలం వర్క్ ఫ్రమ్ హోమ్ బ్యాలెన్స్ సర్వేను సమయపాలనతో పూర్తిచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం మోర్య భరద్వాజ్, డీఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, డీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈలు, ఏఈఈలు, డీడబ్ల్యూఎంఏ ఏపీడీలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌విజిఎం స్టాఫ్ డీగ్రీ అడ్మిషన్ డ్రైవ్

బెలుగుప్ప, జనవరి 20 ప్రభాతవార్త

అడ్మిషన్ డ్రైవ్‌లో విద్యార్థులు తదితరులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కళ్యాణదుర్గం, అధ్యాపకులు బెలుగుప్ప మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో.. సంబంధిత ప్రిన్సిపల్ అయిన సుబ్రహ్మణ్యం మరియు నాగ రత్న బాయి లను కలిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి, విద్యార్థినులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గంలో డిగ్రీకి చేరాలని అడ్మిషన్ క్యాంప్ డ్రైవ్ ను నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం లో అనుభవజ్ఞులు అయిన సీనియర్ ధ్యాపకులచే ఉత్తమ బోధన, మరియు అత్యాధునిక సదుపాయాలచే కంప్యూటర్ ల్యాబ్లు జెకెసి, ఎన్ఎస్ఎస్ స్పోర్ట్స్ వంటి సదుపాయాలు కలవు. కావున ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులంతా మా కళాశాలలో చేరాలని విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.శ్యామ్, డా.కె.శ్రీధర్, కె.రవిశంకర్,గోపి, జయరామప్ప పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

డి.హిరెహాళ్ జనవరి 20 ప్రభాతవార్త

ప్రత్యేక అలంకరణలో వాసవిమాత,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు, ఆయన సతీమణి ఎన్. పుష్పావతి మండల పరిధిలోని ఆర్యవైశ్యులతో కలిసి వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం మాఘ శుద్ధ విదియ తిథి సందర్భంగా శ్రీ వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగళ్లి దంపతులు మండలంలోని ఆర్య వైశ్యులు, భక్తులతో కలసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి దంపతులు అమ్మవారి పూజల్లో స్వయంగా పాల్గొని దైవిక సేవలు అందించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి అనంతరం భక్తులతో కలిసి అమ్మవారి తీర్థ, ప్రసాదం స్వీకరించారు. అమ్మవారి ఆత్మర్పణ కార్యక్రమం లో నిర్వహించిన హోమం లాంటి ప్రత్యేక పూజలు స్థానికంగా భక్తుల్లో మంచి ఆదరణ సంతరించుకుంది. అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మండల స్థాయి అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాస్ నాయక్, ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్ తదితరులను భక్తుల సమక్షంలో రాష్ట్ర ఆర్య వైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి సన్మానించారు. వాసవి మాత ఆత్మార్పణ కార్యక్రమం పూజల్లో మండల పరిధిలోని కళ్యం, మురడి, గొడిసెలపల్లి, కాదలూరు, సోమలాపురం, మలపనగుడి, హెచ్. సిద్దాపురం తదితర గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాకొడికి హైస్కూల్‌కు మహర్దశ

- 2 1/2 ఎకరాల భూమి కేటాయింపునకు ఎమ్మెల్యే సురేంద్ర బాబు హామీ
- 28న స్వయంగా వస్తున్నా.. స్థలాన్ని కేటాయిస్తున్నా: ఎమ్మెల్యే అమిలినేని
- మాకొడికి పాఠశాలకు, క్రీడా ప్రాంగణానికి త్వరలో మోక్షం!
- ఇరుకు గదుల నుంచి విముక్తి
-మాకొడికి విద్యార్థులకు కొత్త పాఠశాల భవనం దిశగా అడుగులు

శెట్టూరు, జనవరి 20 ప్రభాతవార్త

ఎమ్మెల్యే ను కలిసిన గ్రామస్థులు

మాకొడికి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రస్తుతం ఉన్న ఇరుకు తరగతి గదులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థుల కోసం సరైన క్రీడా మైదానం లేదని గ్రామస్తులు స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు 2.1/2ఎకరాల భూమిని పాఠశాలకు కేటాయిస్తే,నూతన భవనాలతో పాటు క్రీడా మైదానాన్ని కూడా ఏర్పాటు చేసుకోవచ్చని గ్రామస్తులు మరియు మండల విద్యాధికారి శ్రీధర్ తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులువిజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే సురేంద్ర బాబు సానుకూలంగా స్పందించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన భూమిని కేటాయించేలా వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ నెల 28న స్వయంగా గ్రామానికి వచ్చి, స్థలాన్ని పరిశీలించి, పాఠశాల కోసం భూమిని అప్పగిస్తానని ఆయన మాటిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే గారు తీసుకున్న నిర్ణయం పట్ల మాకొడికి మండల విద్యాధికారి శ్రీధర్ తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

అంగన్వాడి కేంద్రాల తనిఖీ

హిందూపురం, జనవరి 20 ప్రభాతవార్త

రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

మున్సిపల్ పరిధిలోని ఓల్డ్ హస్నాబాద్, న్యూ హస్నాబాద్ అంగన్వాడి కేంద్రాలను స్థానిక పిందూపురం ప్రాజెక్టు సిడిపిఓ వరలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను, పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించారు. గర్భవతులు, బాలింతలు మీకు అంగన్వాడీ కేంద్రంలో అందజేసే పౌష్టికాహారం సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని సూచించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్ర విద్యార్థులకు చక్కని ఆటపాటలతో కూడినఆంగ్ల విద్యను నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి నరసమ్మ, సునీత, రాజేశ్వరి, మస్తాన్ బి, అంగన్వాడి సహాయకురాళ్లు, బాలింతలు, గర్భవతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

35 రోజుల తర్వాత వెలుగులోకి ఘటన

హిందూపురం టౌన్ జనవరి 20 ప్రభాతవార్త

కుళ్ళిపోయిన స్థితిలో లభ్యమైన శ్రీనివాసులు మృతదేహం

హిందూపురం మున్సిపాలిటీ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగనన్న కాలనీలో అప్పుల బాధ తాళలేక శ్రీనివాసులు 52 గ్రామ సమీపంలోని పొలాలలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. శ్రీనివాసులు స్వగ్రామంలోని నివాసంలో మగ్గం పని చేస్తూ జీవనం సాగించేవాడు అయితే శ్రీనివాసులకు 10 లక్షలు అప్పు ఉండడంతో ఎలా తీర్చాలో దిక్కుతోచక గత 35 రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన ఆచూకీ మాత్రం లభించలేదు వస్తాడులే అనే ఆశతో ఎదురు చూశారు. అయితే మంగళవారం గ్రామస్తులు గ్రామ సమీపంలోని పొలాలకు వెళ్లి చూడగా ఒక కుళ్ళిన శవం కనిపించింది వెంటనే గ్రామస్తులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఒకటవ పట్టణ పోలీసులు, శ్రీనివాసులు కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని కుళ్ళిన మృతి దేహం శ్రీనివాసులదేనని నిర్ధారించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వైభవంగా ఆత్మార్పణ దినోత్సవం

ప్రత్యేక అలంకరణలో వాసవి మాత

హిందూపురం జనవరి 20 ప్రభాతవార్త

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని హిందూపురం పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో సోమవారం వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి విశేష అభిషేకాలు, పంచామృత స్నానాలు నిర్వహించారు. లోకకల్యాణార్థం, వర్తక వాణిజ్యరంగాల్లో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ సంప్రదాయబద్ధంగా అర్చనలు, పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పుష్పాలంకరణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి మహిళా సహకారక బ్యాంకు ద్వారా మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలి విశాల్ ఫెర్రర్

బ్రహ్మసముద్రం జనవరి 20 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంచో ఫెర్రర్ భార్య

కార్యక్రమానికి హాజరైన ప్రజలు

ప్రీతి మహిళ సహకార సంఘం బ్యాంక్ ద్వారా మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలని విశాల ఫెర్రర్ అన్నారు మండల కేంద్రంలో ప్రీతి మహిళ పరస్పర సహాయక బ్యాంక్ ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విశాల ఫెర్రర్ మాట్లాడుతూ మీ బ్యాంకులో మహిళా పొదుపు సంఘాల మహిళలు పొదుపుతోపాటు అప్పులు తీసుకొని మీ బ్యాంకులో మహిళా పొదుపు సంఘాల మహిళలు పొదుపుతోపాటు అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించి కుటుంబ అవసరాలు తీర్చుకొని కుటుంబ పోషణ కోసం అప్పులను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసినా మంచో ఫెర్రర్ కు ఘనంగా సన్మానించి ఆర్డిటి అభివృద్ధి కోసం అహర్నిశల శ్రమిస్తున్న పేదల పెన్నిధి మంచో ఫెర్రర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ఆర్ డి టి సంస్థల మహిళలు అధికారులు పాల్గొన్నారు.

బీటీపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువలకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలి

- బకాయి పడ్డ భూ పరిహారం చెల్లించకపోతే అర్ధాంతరంగా కాలువల నిర్మాణం ఆగిపోయే పరిస్థితి - ఎన్నికల హామీ కోసం నిధులు మంజూరు కాకపోయినా కాలువ నిర్మాణం చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు కృషి ప్రశంసనీయం - పరిహార నిధుల విడుదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించాలి
- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్లపల్లి వీరయ్య చౌదరి

కళ్యాణదుర్గం జనవరి 20 ప్రభాతవార్త

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న సీనియర్ నాయకుడు చల్లపల్లి వీరయ్య చౌదరి

హంద్రీనీవా సుజల స్రవంతి రాయలసీమకు వరప్రసాధిని అని కూటమి ప్రభుత్వం పేర్కొంటున్నా ఆచరణలో నిధుల కేటాయింపు అంతంత మాత్రంగానే ఉందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లపల్లి వీరయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కళ్యాణ భవన్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన కళ్యాణదుర్గంరాయదుర్గం నియోజకవర్గాలకు సాగునీరు అందించే బిటిపికుందుర్పి బ్రాంచ్‌ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే బృహత్తర పథకానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు చేస్తున్న సమిష్టి కృషి ప్రశంసనీయమే అయినా కాలువల నిర్మాణాలకు భూములు ఇచ్చిన పలు గ్రామాల రైతులకు ఇంకాపరిహారం ఇవ్వకపోవడం పలుఅనుమానాలను రేకెత్తిస్తోందని అన్నారు. పరిహారం ఇచ్చిన భూములలోనే కాలువల నిర్మాణాలు సాగుతున్నాయని, పరిహారం ఇవ్వని భూముల్లో నిర్మాణాలు నిలిచిపోతే ఈ పథకం అర్ధాంతంగా ఆగిపోతుందే మోనన్న ఆందోళనలు రైతులలో వ్యక్తం అవుతోందని అన్నారు. మల్యాల నుండి జీడిపల్లి రిజర్వాయర్ వరకు కృష్ణా జలాలను కాంగ్రెస్ పార్టీ పాలనలోనే రఘువీరారెడ్డి, అప్పటి ముఖ్యమంత్రులు నడిపించుకుంటూ వచ్చిన సందర్భాన్ని గుర్తుచేశారు. కళ్యాణదుర్గంరాయదుర్గం నియోజకవర్గంలో వలస జీవితాలు గడుపుతున్న రైతులు రెండు దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, ఈ సంవత్సరములోనే ఫోకస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాలువల నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించి పథకాన్ని ముందుకు తీసుకు వెళ్లేలా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి..

పేదల పని హక్కును కాలరాసే జీరాంజీ పథకాన్ని ఉపసంహరించు కోవాలి"సిపిఎం

శెట్టూరు, జనవరి 20 ప్రభాతవార్త

కరపత్రాలతో కూలీలకు అవగాహన కలిగిస్తున్న సీపీఎం నాయకులు

మండల పరిధిలోని యాటకల్లు గ్రామంలో మంగళవారం జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు కరపత్రాలని అందజేసి చట్టం మార్పు వలన జరిగే నష్టాలను వివరించిన సిపిఎం నాయకులు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ ....స్వాతంత్రం తర్వాత గ్రామీణ ప్రజలకు పని హక్కుగా వచ్చిన ఒకే ఒక చట్టం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అన్నారు. 2005లో అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో ఈ చట్టాం తెచ్చిందని గుర్తు చేశారు. అదికూడా మన జిల్లాలోనే ప్రారంభించడం విశేషమన్నారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, ఇతర వృత్తిదారులకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ముఖ్యంగా కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో మరింత ఉపయోగంగా మారిందన్నారు. వలసలను నివారించిందన్నారు. జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లో ఉద్యాన పంటలు పెరగడానికి ఈ చట్టమే ప్రధాన కారణమన్నారు. వీటికితోడు గ్రామాల్లో రోడ్లు, మురికి కాలువలు, పంచాయతీ, అంగన్వాడీ భవనాల వంటి వాటిని కట్టడానికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. కరోనా కాలంలో ఈ చట్టం లేకపోతే గ్రామాల పరిస్థితి దారుణంగా ఉండేదన్నారు. అలాంటి చట్టాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేరు మార్చుతోపాటు నిధులు తగ్గించడం బాధాకరమన్నారు. ప్రస్తుత విధానాల వల్ల చట్టం మనుగడకే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ చట్టానికి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చేదన్నారు. అయితే కొత్త చట్టం ప్రకారం 60 శాతం నిధులే ఇవ్వనునందన్నారు. దీనికితోడు సంవత్సరంలో 60 రోజులు పనులు పెట్టమని చట్టం చేసిందన్నారు. ఇదే జరిగితే జిల్లాలో తిరిగి ఆత్మహత్యలు, వలసలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచ ఏశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ మూర్తి,మహేష్, ఉపాధి హామీ పథకం కూలీలు మంజు,అంజినేయులు,మల్లి,వెంకటేష్, శివన్న,బ్రహ్మయ్య,మురళి తదితరులు పాల్గొన్నారు

దగ్ధమైన అరటి తోటను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, జనవరి 20 ప్రభాతవార్త

అరటితోటను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే

మండలంలోని బసినేపల్లి గ్రామంలో చంద్రశేఖర్‌రెడ్డి అనే రైతుకు చెందిన అరటి తోటను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి దగ్ధమైన అరటితోటను పరిశీలించి బాధిత రైతును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటకు నిప్పుపెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథరెడ్డి, తిమ్మారెడ్డి, పార్టీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మల్లయ్యయాదవ్, సుభాష్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, రైతు సంఘం అధ్యక్షుడు బాబురావు, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ, వైఎస్ఆర్ గుంటకల్లు పట్టణ కన్వీనర్ ఖలీల్, తిక్కస్వామి, అబ్దుల్‌బాసిత్, బేడల వెంకటరాముడు, రాజశేఖర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, కౌన్సిలర్లు వరదరాజులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వలస కూలి మృతి నివాళి అర్పించిన మండల కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం జనవరి 20 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న కన్వీనర్

బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మాధురి శివ (28) బెంగళూరుకు కూలీ నిమిత్తం వలస వెళ్లిన శివ ప్రమాదవశాత్తు మరణించడంతో విషయం తెలుసుకున్న బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి, అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి, తెలుగుదేశం పార్టీగా అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ హనుమంతప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు రుద్రప్ప, మాజీ ధర్మకర్త వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బీమప్ప,అజయ్యదొడ్డి మల్లి, శివలింగ,వన్నప్ప, డీలర్ పెన్నప్ప కేపీ వీరేష్, సింగిల్ విండో డైరెక్టర్ ధనంజయ,ఎర్రిస్వామి, మాజీ ఎంపీటీసీ మధుర తిప్పేస్వామి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వాహనంపై నెమ్మదిగా వెళ్ళమని చెప్పినందుకు వ్యక్తిపై కొడవలితో దాడి

లేపాక్షి, జనవరి 20 ప్రభాతవార్త

చేతికి గాయమైన దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని పి.సడ్లపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఓవ్యక్తి గ్రామంలో ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి మరొక వ్యక్తిని ఢీకొన్నాడు. ఆ సందర్భంలో కాస్త నెమ్మదిగా రావచ్చు కదా అని చెప్పినందుకు సాయికుమార్ అనే వ్యక్తి కొడవలితో మరొక వ్యక్తిపై దాడి చేసినట్టు ఎస్ఐ నరేంద్ర తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సాయికుమార్ అనే వ్యక్తి రాత్రి 10 గంటల తరువాత సడ్లపల్లిగ్రామంలో ద్విచక్ర వాహనంపై అతివేగంగా వచ్చాడు. అక్కడే ఉన్న ఒకవ్యక్తిని ఢీకొన్నాడు. ఆ సమయంలో రహదారి పక్కన రాహుల్, సందీప్, ప్రవీణ్‌కుమార్‌లు చలి మంట వేసుకుని చలి కాచుకుంటున్నారు. ఆ సమయంలో సందీప్ అనే వ్యక్తి సాయికుమార్‌ను మందలిస్తూ కాస్త నెమ్మదిగా వస్తే నీ గంటేం పోతుందని పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రవీణ్‌కుమార్ కూడా గట్టిగా మందలించాడు. ఆ సమయంలో మద్యం సేవించి ఉన్న సాయికుమార్ కొడవలి తీసుకుని ప్రవీణ్‌కుమార్ ఇంటికి నేరుగా వెళ్ళాడు. ఇంట్లో ఉన్న ప్రవీణ్‌కుమార్‌పై వేట కొడవలితో దాడి చేశాడు. వెంటనే ప్రవీణ్‌కుమార్ ఎడమ చేతిని అడ్డుపెట్టగా చేతికి బలమైన గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్న సమయానికి సాయికుమార్ పరారయ్యాడు. విషయం తెలుసుకున్న వెంటనే హిందూపురం రూరల్‌సిఐ జనార్దన్, లేపాక్షి ఎస్ఐనరేంద్ర పోలీసు సిబ్బంది తోవచ్చి సాయికుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రవీణ్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపి నేల ఆరోగ్యాన్ని కాపాడండి

- అధిక దిగుబడులిచ్చే ఎన్‌పీఈజీ, 1267 పప్పుశెనగ రకాలు సాగు మేలు - రైతులకు సలహాలు, సూచనలందించిన జిల్లా వ్యవసాయాధికారి యం.రవి- నింబగల్లు గ్రామంలో జరిగిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి హాజరు - ప్రతిఒక్క రైతు ఏపీ ఏఐఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచన

నింబగల్లు గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి యం.రవి , ఉరవకొండలోని కందుల కొనగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి యం.రవి తదితరులు

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త

రైతులు పంటల సాగులో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయంవైపు మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయాధికారి యం.రవి సూచించారు. మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పప్పుశెనగ పంటను పరిశీలించిన అనంతరం స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి యం.రవి మాట్లాడుతూ అధిక యూరియా వినియోగాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన పంటలకు మార్కెట్‌లో అధిక డిమాండు ఉన్నందున ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపితే మంచి లాభాలు పొందవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మల్ రిజిస్ట్రీ 11 అంకెల విశిష్ట నంబరును ప్రతిఒక్క రైతు కలిగి ఉండాలని రైతులు రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి 11 అంకెల విశిష్ట నంబరును పొందవచ్చన్నారు. ఏపీ ఏఐఎంఎస్ అనే ఒక ఫార్మర్ యాప్‌ను ఆన్‌డ్రాయిడ్ స్మార్ట్ ఫోన్‌లో ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ యాప్‌లో చీడపీడల యాజమాన్య పద్ధతులు, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, ఈ-పంట నమోదు స్వయంగా చేసుకునే అవకాశం పొందవచ్చన్నారు. ఈ-పంట నమోదును వేగవంతం చేయవలెనని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని ఆదేశించారు. ఈ-పంట అనేది ప్రతిఒక్క రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ రాయితీ పథకాలకు, కొనగోలు కేంద్రాలకు తప్పనిసరి అన్నారు. పప్పుశెనగ పంటలో ఎన్‌పీఈజీ, 1267 రకాలు అధిక దిగుబడులను ఇవ్వడమే కాకుండా యంత్రాల ద్వారా కోతలకు వీలుగా ఉంటాయని ఆయా రకాలను రైతులు సాగు చేసుకోవాలన్నారు. కుసుమ, మొక్కజొన్న పంటలలో డ్రోన్ దా వ్రారా సస్యరక్షణ చర్యలు చేపట్టడంచేత రైతులకు శ్రమ తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో కందుల కొనగోలు కేంద్రం సందర్శన:

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా నిర్వహిస్తున్న కందుల కొనగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి యం.రవి సందర్శించారు. రైతులు తీసుకొచ్చిన కందుల నాణ్యతను పరిశీలించి అక్కడున్న రైతులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం పప్పుశెనగకు క్వింటాల్ 8,000 రూపాయలు మద్దతు ధర ప్రకటించిందని కొనగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్కడి నుండే మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌కు ఫోన్‌చేసి మాట్లాడిన జిల్లా వ్యవసాయాధికారి గోనె సంచులను త్వరగా సరఫరా చేయాలని, కొనగోలు చేసిన కందులను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం పోబ్బర్లపల్ల

బడుగు బలహీన వర్గాలపై వైసీపీ నాయకులు హత్యా రాజకీయాలు

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్‌వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తుల్జాపూర్ స్వప్న

అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో

బడుగు బలహీన వర్గాలపై వైసీపీ నాయకులు హత్యా రాజకీయాలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్/వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా పార్టీ ఆఫీస్ నందు ప్రెస్ మీట్ నిర్వహించి తుల్జాపూర్ స్వప్న మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి 19 నెలల కాలంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్, రాష్ట్రాన్ని ఒక పక్కన అభివృద్ధి ఒక పక్క సంక్షేమం ముందుకు ముందుకు తీసుకెళుతున్నారు. సంక్రాంతి పండుగను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు హత్య రాజకీయాలకు పాల్పడ్డారు. తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం, అల్లిపుడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అతికిరాతకంగా హతమార్చారు. వైసీపీ నేతలు అధికారం కోల్పోయామని జీర్ణించుకోలేక అలజడలు సృష్టించే కుట్ర చేస్తున్నారు, రపరపా అంటూ పిలుపునిచ్చి దాడులకు ప్రోత్సహించారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు రాజ్యాంగం ఇచ్చిన 39 రిజర్వేషన్లు కోత పెట్టడం వల్ల 16,800 మంది బీసీలకు ప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్ళించారు. వైసిపి హయాంలో సొంత జిల్లా అయినటువంటి ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందన్ సుబ్బయ్యను రోడ్డుమీద అతికిరాతకంగా హత్య చేశారు, అమర్నాథ్ గౌడ్ ని పెట్రోలు పోసి నిప్పంటించారు, పల్నాడులో జల్లయ్య యాదవ్, తోట చంద్రయ్య లాంటి వందలాదిమంది బీసీలను హత్య చేశారు. అయ్యన్నపాత్రుడు, సబ్బం హరి, పల్లా శ్రీనివాస్ వంటి నేతల భవనాలను కూల్చేశారు, తోటలను నరికేశారు. అచ్చం నాయుడు, కొల్లు రవీంద్ర పై అక్రమ కేసులు పెట్టి వేధించారు, బీసీ మహిళా నేతలను కూడా విడిచిపెట్టలేదు ఆదిరెడ్డి భవాని, గౌత శిరీష, పంచమర్తి అనురాధ వంటి నేతలపై జగన్ సోషల్ మీడియా మూక వ్యక్తిత్వ హననానికి తెగబడింది..కానీ ఒకరు మీద కూడా చర్యలను తీసుకోలేదు ఎందుకంటే బాధితులు బీసీలు బీసీలకు దక్కాల్సిన 75,760 కోట్లు సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎనిమిది వేల ఎకరాల ఆన్ సైడ్ భూములను లాక్కొని ఉపాధిని దెబ్బతీశారు. విద్య నైపుణ్యం పారిశ్రామిక రాయితీలు ఆదరణ వంటి పథకాలను రద్దుచేసి వివిధ వృత్తుల చేసుకునే బీసీ కుటుంబాల పొట్టగొట్టి వారి భవిష్యత్తును అంధకారం చేశారని స్వప్న పేర్కొన్నారు.

" స్పెల్ బి " జిల్లా స్థాయి కాంపిటీషన్స్

ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 20 ప్రభాతవార్త

పాఠశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ మార్గదర్శకాలు కనుగుణంగా అనంతపురం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తూరులో ఇంగ్లీష్ లాంగ్వేజ్ " స్పెల్ బి " జిల్లా స్థాయి కాంపిటీషన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో జిల్లాలోని 26 మండలాల నుండి 68 ప్రభుత్వ పాఠశాలల నుండి 115 మంది విద్యార్థులు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు పాల్గొని ఆంగ్లభాష యొక్క ప్రాముఖ్యతను వివరించి విజేతలకు, గైడ్ టీచర్లకు పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారితో పాటు ఏడి శ్రీ మునీర్ ఖాన్, డిసిఇబి సెక్రెటరీ గంధం నేని శ్రీనివాసులు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు అలాగే న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించిన ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంత ఆణిముత్యం అవార్డు గ్రహీత కొప్పల వెంకటరమణకి అభినందనలు

కొప్పల వెంకటరమణని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో

అనాథ, అంధ బాలికలకు నిరంతరం అందిస్తున్న స్వచ్ఛంద సేవలకు గుర్తింపుగా అనంత ఆణిముత్యం అవార్డుకు కొప్పల వెంకటరమణను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనను శాలువాతో సత్కరించి పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డును పెనుకొండలోని సాహితీ గగన్‌మహల్ ట్రస్ట్ ప్రదానం చేయనుంది. స్వచ్ఛంద సేవా పురస్కారం అందుకోబోతున్న సందర్భంగా ఎస్.కె. యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్ బాబు స్వయంగా శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహంతో పాటు, అనాథ, అంధ బాలికలకు నిరంతరం అందిస్తున్న స్వచ్ఛంద సేవలకు గుర్తింపుగా ఈ నెల 24వ తేదీన పెనుకొండలో స్వచ్ఛంద సేవా పురస్కారం అందుకోనున్న సందర్భంగా కొప్పల మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రం వ్యవస్థాపకులు రవికాంత్ రమణని వారి వికాస కేంద్రంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుధాకర్ బాబు, అనాథ, అంధ బాలికల కోసం వికాస కేంద్రానికి రూ. 5,116/ విరాళంగా అందించారు. ఆయన పిల్లలను ఉద్దేశించి ప్రసంగించి, వారితో ఆత్మీయంగా సంభాషించి ప్రోత్సహించారు. ఈ అభినందన కార్యక్రమంలో పద్మశ్రీ ఘంటసాల ట్రస్టీ జి.వి. రామయ్య, విద్యుత్ శాఖ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోమలపాటి సుధాకర్, రామ్స్ క్లాసిక్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు రామంజి పాల్గొన్నారు.

కోనవీరాంజనేయస్వామికి ఆకుపూజలు

తాడిపత్రిరూరల్, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీరంగనాథస్వామి, శ్రీషిరిడిసాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.

బదిలీపై వెళుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

బదిలీపై వెళ్తున్న ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌కు ఆత్మీయ వీడ్కోలు

అనంతపురం కలెక్టరేట్ జనవరి 20 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం రాత్రి జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ, జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో తాను జిల్లా సంయుక్త కలెక్టర్ గా సేవలు అందించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ పనిచేసిన సమయంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ చాలా మంచి సహకారం అందించారని, ఇందుకు కృతజ్ఞతలు తెలిపారు. డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ ఒక సంవత్సరం 5 నెలలు జిల్లా సంయుక్త కలెక్టర్ గా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ జిల్లాలో సేవలు అందించారని, బదిలీపై అన్నమయ్య జిల్లాకు వెళుతున్నారన్నారు. ఈసందర్భంగా ఆర్డీఓలు, ఎస్డీసిలు, ఆయా శాఖల జిల్లా అధికారులు మాట్లాడుతూ ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సేవలు అమూల్యమైనవని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. అనంతరం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకి శాలువా కప్పి పలు జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణరెడ్డి, ఆర్డీఓలు కేశవనాయుడు, ఏబీవీస్పి శ్రీనివాస్, వసంతబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున, తిప్పేనాయక్, ఆనంద్, సివిల్ సప్లయ్ డిఎం రమేష్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డిఏ పిడి శైలజ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, డిసిఓ మరియు ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి రవి, సర్వే ఏడి రూప్ల నాయక్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త మయంగా మారిన బసవ తారక్‌నగర్‌కు పోయే వీధి

నెలల తరబడి చెత్త ఉన్నా వాటిని శుభ్రం చేయడంపై దృష్టి పెట్టని పంచాయతీ అధికారులు.

బసవతారక నగర్‌కు పోయే ప్రధాన వీధీలో పేరుకుపోయిన చెత్త.

అనంతపురం రూరల్, జనవరి 20 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం ఏ. నారాయణపురం పంచాయతీ లోని బసవ తారక్ నగర్‌కు పోవు ప్రధానవీధి పెట్రోల్ బంక్ పక్కనే ఉన్న రోడ్డులో చెత్త పేరుకుపోయి చెత్తమయంగామారిపోయాయనికాలనీలకు వెళ్లే ప్రజలు గుసగుస లాడుకోవడం జరుగుతుంది. ప్రధాన వీధీ చెత్తతామయంగా మారిన వీటిని శుభ్రం చేయించడం పై పంచాయతీ అధికారులు దృష్టి పెట్టడం లేదని మాటలు పంచాయతీలో వినిపించడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంచాయతీ కార్యదర్శి ఉదయం ఏడు గంటలకు వెళ్లి పంచాయతీ కార్మికులతో కలిసి ఇంటి ఇంటి నుంచి తడి పొడి చెత్త సేకరణ చేయాలని ఆదేశించిన ఇక్కడ మాత్రం ప్రభుత్వ ఆదేశాలు కానీ, జిల్లా అధికారుల ఆదేశాలు కానీ కొంతకాలంగా జరగడం లేదని మాటలు ఇందుకు ఉదాహరణ ప్రధాన వీ ధీ చెత్తతో పేరుకపోవడమే, కేవలం ఒక్క బసవతార క్ నగర్ కు పోయే ప్రధాన వీధీ లోనే ఈ విధంగా చెత్త పేరుకుపోవడం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది, మరి పంచాయతీలో అనేక లోతట్టు కాలనీలు ఎన్నో ఉన్నాయి, ఆ కాలనీలో ఇంకా చెత్త ఎలా ఉందో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాలలో చెత్త సేకరణ పై మండల అధికారులు కూడా దృష్టి సాధించి గ్రామ వీధుల్లో ఉన్న చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని బసవతారక నగర్ కు, అదేవిధంగా పిల్లిగుండ్ల కోటర్స్ కు పోయే ప్రజలు కోరారు.

మత్తు పదార్థాలు సేవించినా... అమ్మిన చట్టపరమైన చర్యలు

కిరాణ షాపులను తనిఖీ చేస్తున్న పోలీసులు

బుక్కరాయసముద్రం జనవరి 20 ప్రభాతవార్త

ముత్తుపదార్థాలు సేవించిన అమ్మిన చట్టపరమైన చర్యలు తప్పవు అని సిఐ పుల్లయ్య అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని హైస్కూల్ కొట్టాల సమీపంలో ఉన్న కాలేజులు,పాఠశాలలు ఉన్న ప్రాంతంలోని కిరాణషాపులను తనిఖిచేశారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ కిరాణ షాపుల్లో ఎవరైనా మత్తుపదార్థాలైయినా గంజాయి వంటి పదార్థాలను అమ్మినా,నిలువ పెట్టుకున్నా,రైతులు గంజాయి సాగు చేసినా అటువంటి వారిపై చట్టపరమైయిన చర్యలు తీసుకుంటామన్నారు.అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వాటికి సహకరించిన వారి పైనకూడ చర్యలు తీసుకుంటామన్నారు.

రహదారి ఏర్పాటుకు సహకరించాలి

రోడ్డు విషయం పై రైతులతో మాట్లడుతున్న రెవెన్యూ అధికారులు

బుక్కరాయసముద్రం జనవరి 20 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కెకె అగ్రహారం గ్రామానికి చెందిన రహదారి వివాదం చెన్నంపల్లి క్రాస్ నుండి అగ్రహారం గ్రామానికి వెళ్లే రహదారి కొత్త సీసీ రోడ్డు ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు ప్లాన్ ప్రకారం సర్వే చేస్తుండగా స్థానిక రైతులు మా భూమిలో రస్తాలేదు ఒకవేళ రోడ్డు వేయాలనుకుంటే నష్టపరిహారం చెల్లించి రోడ్డు వేయాలని అడ్డుకున్నారు. అనంతరం పోలీసులు జ్యోక్యంచేసుకొని రహదారి పనులు అడ్డుకునేందుకు వీలు లేదని హెచ్చరించారు.రహదారి ఏర్పాటుకు సహకరించాలని రైతులకు సూసించారు.

ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఎస్సీ సుమోటోగా కేసు నమోదు చేయాలి

- వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి మహిళా విభాగం నేత శ్రీదేవి

అనంతపురం సిటీ, జనవరి 20 ప్రభాతవార్త

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మైనార్టీ మ హిళపై అసభ్య కరంగా దూషించిన ఘటనపై జిల్లా ఎస్పీ స్పందించి సుమోటోగా కేసు నమోదు చేయాలని వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి డిమాండ్ చేశారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నగరంలో భూ కబ్జాలు, దౌర్జన్యాలు, మహిళల పట్ల దూషణలు అధికమయ్యాయని మండి పడ్డారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండతో దందుపాళ్ యం బ్యాచ్‌ల టిడిపి నేతలు తయారై నగరంలో దౌర్జన్యాలు, కబ్జాలకు పాల్పడుతున్నాని ఆమె విమర్శించారు. మైనార్టీ కుటుంబం నిర్వహిస్తున్న దుకాణాన్ని డబుల్ రిజిస్ట్రేషన్ టిడిపి నేతలు చేయించుకుంటే దానిని ప్రశ్నించిన మైనార్టీ దంపతులపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఫోన్‌లో అసభ్య కరంగా సభ్య సమాజం తల దించుకునేలా మాట్లాడిన ఆడియో వైరల్‌గా మారిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నారాలోకేష్ అండదండలతోనే రెచ్చిపోతున్నారని ఆమె ఆరోపించారు. ఎమ్మెల్యే దగ్గుపాటిని పార్టీ నుంచి సస్పెన్షన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన వైఖరిని మార్చుకోవాలని లేదంటే మహిళల ఆధ్వర్యంలో ఆయన ఇంటిని ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళ నేతలు రాధ యాదవవ్, భారతి, శోభబాయి, ప్రసన్న, చంద్రకళ, సుగుణమ్మ పాల్గొన్నారు.

రాతి దూళం పోటీలను ప్రారంభం

శింగనమల, జనవరి 20 ప్రభాతవార్త

బహుమతి ప్రధానం చేస్తున్న దాసరి వెంకటరమణ

పామిడి మండలం కుంటెమ్మ దేవస్థానంలో మంగళవారం జరిగిన రాతి దూళం లాగుడు పోటీలను మండల పరిధిలోని నాగల గుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సిపి నాయకులు దాసరి వెంకట రమణ ప్రారంభించారు. ఈ పోటీలకు వివిధ గ్రామాల నుంచి 30 జతల ఎద్దులు హాజరయ్యాయి. దూలం లాగడం చూడటానికి ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా రాతి దూలం లాగుడు పోటీల్లో విజేతకు రెండో బహుమతి రూ.15వేలు దాసరి వెంకటరమణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలకు తనవంతు సహాయంగా రూ.15వేలను ద్వితీయ బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. కుంటెమ్మ దేవత ఆశీర్వాదాలు తనకు ఉన్నంత వరకు తనవంతు సహాయం ఉత్సవాలకు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శంకర్, ఆది, అనిల్, శరత్, సాయి, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆంధ్ర-విదర్భా జట్ల మధ్య రంజి ట్రోఫీ

కేక్‌కట్ చేస్తున్న విదర్భా జట్టు

అనంతపురం సిటీ, జనవరి 20 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా గురువారం నుంచి ఆంధ్ర విదర్భా మధ్య రంజి ట్రోఫీ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరుజట్లు ఆర్డిటి మైదానానికి చేరుకుని నెట్, ఫీల్డింగ్ సెషన్‌లను ప్రారంభించారు. విజయ్ హజారే ట్రోఫీ విజేతగా నిలిచిన విదర్భా జట్టు అనంతపురంలో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. గురువారం నుంచి జరగనున్న ఆంధ్ర-విదర్భా జట్ల మధ్య జరగనున్న రంజీ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టులో రికిబాయి, కెఎస్.భరత్, నితేష్ కుమార్ ప్రముఖ క్రీడాకారులు పాల్గొనున్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

గార్లదిన్నె, జనవరి 20 (ప్రభాత వార్త)

మండలంలోని కోటంక గ్రామంలో వెలసిన గుంటి కింద సుబ్రహ్మణ్యస్వామికి మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ఆకర్షణీయమైన పుష్పాలంకరణతో సుందరంగా అలంకరించగా, ఆలయం దివ్యకాంతులతో శోభిల్లింది. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రధానార్చకులు వైద్యం రామాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక ఆరాధనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తుల నినాదాల మధ్య విజయవంతంగా ముగిసింది.

వైఎస్ఆర్‌సిపి పంచాయతీ కమిటీ ఏర్పాటు

కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

శింగనమల, జనవరి 20 ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాలతో వైఎస్ఆర్సిపి పంచాయితీ అబ్జర్వర్‌లు వెన్నపూస రామకృష్ణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండలపరిధిలో మదిరేపల్లి, ఆకులేడు వైస్సార్సీపీ పంచాయతీ కమిటీ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల సుహాసిని, మల్లెల రామాంజనేయులు, ఎంపీటీసీ మూర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.రవీంద్రారెడ్డి, సి.గంగాధర్ రెడ్డి, పి.ఆంజనేయులు, ఎం రమేష్. శ్రీరామకృష్ణ, కే భాస్కర్, టి అమర్, పి.హరీష్. సి.శేషయ్య, టి శ్రీనివాసులు, సి ఈశ్వరయ్య. సి పెద్దయ్య. రామకృష్ణారెడ్డి పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు పోటీలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 20 ప్రభాతవార్త

జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతులు విద్యార్థులకు ఈ నెల 22 నుంచి 23 వరకు రెండు రోజుల పాటు ఆర్ట్స్ అండ్ కల్చర్ విభాగాలలో 1 నుంచి 8వ తరగతి వరకు (జూనియర్-విభాగం), పోటీలు స్థానిక జెఎన్‌టియు, అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిహెచ్) వేదికగా నిర్వహించబడునని అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ టి.శైలజా తెలియజేశారు.

కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జనవరి 20 ప్రభాతవార్త

కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామిని మంగళవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

◄ ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన లోలూరు కుళ్లాయప్ప

శింగనమల, జనవరి 20 ప్రభాతవార్త

రాష్ట్ర ఎస్సీ కమిషన్‌తో లోలూరు కుళ్లాయప్ప

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ నాయక్ మంగళవారం డివిఎస్సి సభ్యులు లోలూరు కుళ్లాయప్ప విజయవాడలోని రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యాలయం ముందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ దృష్టికి జిల్లాలోని ఎస్సీ స్మశాన వాటి సమస్యలు, కులాంతర వివాహ ప్రోత్సాహకాలు, ఎస్సీ భూమి సమస్యలు ఎ స్సీ, ఎ స్టీ అట్రాసిటీ చట్టం పటిష్టంగా అమలు చేయడంపై ఆయన నెలకొన్న సమస్యలను తెలిపారు. ఆయన వెంట కమిటీ సభ్యులు రామాంజినమ్మ తదితరులు ఉన్నారు.

గంజాయి పదార్థాలపై పాఠశాలలు, కళాశాలల సమీపంలోని అంగళ్లలో తనిఖీలు

అనంతపురం రూరల్, జనవరి 20 ప్రభాతవార్త

పీవీకేకే కళాశాల సమీపంలోని అంగళ్ల లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై రాంబాబు.

జిల్లాలో గంజాయి, తదితర మత్తు పదార్థాల విక్రయాన్ని అరికట్టేందుకు జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు అనంత రూరల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు కళాశాలల సమీపంలోను, పీవీ కే కే కళాశాల సమీపంలోని అంగళ్లలో ఎస్సై రాంబాబు తన సిబ్బందితో మంగళవారం తనిఖీలు నిర్వహించి పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ తనిఖీల సందర్భంగా గంజాయి, గంజాయి కలిగిన పదార్థాలు లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాలను విక్రయించినట్లు లేదా నిల్వ చేసినట్లు గుర్తించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాంబాబు హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని మత్తు పదార్థాల విక్రయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం ఉన్న పక్షంలో సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 / 112 ద్వారా సమాచారం అందించాలని ప్రజలను అయన కోరారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

అనంతపురం రూరల్, జనవరి 20 ప్రభాతవార్త

క్యాన్సర్ బాధితులకి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

నిత్యసురభి చారి టబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డా. ఎస్. నిర్మల మురళి ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెద్ద లింగమయ్య అనే 65 ఏళ్ల వ్యక్తి సంవత్సరం నుంచి క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. ఈ విషయం నిర్మలమురళి దృష్టికి రావడంతో సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ కి తెలిపింది. పురుషోత్తమ మురళీకృష్ణ ఈ క్యాన్సర్

04ATP13_04ATP13.qxd 20-01-2026 PM 10:53 Page 1

స్వాతంత్రోద్యమస్ఫూర్తితో దేశాన్ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో కాంగ్రెస్సే నడిపించింది

- దేశాన్ని దోచుకుంటున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పిలుపు

కాంగ్రెస్ ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న డిసిసి నూతన అధ్యక్షులు మధుసూదన రెడ్డి ,డిసిసి నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జనవరి 20 ప్రభాతవార్త

దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిందని భాక్రానంగల్, నాగార్జునసాగర్ లాంటి జాతీయ ప్రాజెక్టులు నిర్మించాలని శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అనంతపురం కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు మధుసూదన రెడ్డి అన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం భవన్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈవీఎం మాయాజాలంతో అధికారంలోకి వచ్చిన బిజెపి మతం పేరుతో విడదీసి పాలిస్తోందని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ స్మారకంగా దేశవ్యాప్తంగా వలస కూలీల కోసం విప్లవాత్మకంగా ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి కాంగ్రెస్ పార్టీ పట్ల బిజెపికి ఉన్న ద్వేషాన్ని చాటుకున్నని అన్నారు. దేశాన్ని దోచుకుంటున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, హంద్రీనీవా, ఉపాధి పనులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు రాయలసీమలో 6.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించ లేకపోయారన్నారు. తనకు రెండోసారి డీసీసీ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన షర్మిలా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బొజ్జప్ప, వీరన్న, వీరయ్య చౌదరి, తిమ్మప్పలకు ధన్యవాదాలు చెప్పారు. డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన వారందరూ, గతంలో పదవులు చేపట్టిన వారంతా కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డిని అనంతపురం నగర అధ్యక్షులు ఇమామ్ వలి సీనియర్ నాయకులు చల్లపల్లి వీరయ్య చౌదరి మాల ఎర్రిస్వామిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరయ్య , తిమ్మప్ప, చౌదరి, ఏ బ్లాక్ అధ్యక్షుడు దాదాపీర్, భీమన్న, కుందుర్పి మండలం కన్వీనర్ బొజ్జప్ప, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్, రాయదుర్గం ఇంచార్జ్ గౌని ప్రతాప్ రెడ్డి, ఈరన్న, నవాజ్, బ్రాహ్మసముద్రం మండల కన్వీనర్ సన్నప్ప , న్నకబదూరు మండల కన్వీనర్ మధు, సెట్టూరు మండల కన్వీనర్ మల్లయ్య యాదవ్, ఆదివాసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈరన్న , నాగరాజు, ఫక్రుద్దీన్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాకెట్లలో పీహెచ్‌సీ నూతన భవనాలను ప్రారంభించరా..?!

- రూ.1.21 కోట్లతో భవన నిర్మాణం, రూ.63 లక్షలతో మౌళిక సదుపాయాలు
- ప్రహరీగోడ నిర్మాణం పూర్తి అయితే కొత్త భవనాల్లోకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- నిర్మాణం పూర్తిఅయి మూడేళ్ళు కావస్తున్నా పట్టించుకునే నాథుడే కరువు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ త్వరగా స్పందించాలని కోరుతున్న గ్రామ ప్రజలు

రాకెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ భవన సముదాయం , ప్రస్తుతం ఆసుపత్రి నిర్వహిస్తున్న శిథిలమైన పాత డిస్పెన్సరీ (ఫైల్ ఫోటో)

ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవన సముదాయం ప్రారంభానికి నోచుకోవడంలేదు. నూతన భవన సముదాయం నిర్మాణం పూర్తిఅయి దాదాపు మూడేళ్ళు దాటిపోయినా పీహెచ్‌సీను నేటికీ శిథిలమైన పాత డిస్పెన్సరీ భవనాల్లోనే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా పీహెచ్‌సీలకు నూతన భవనాలను నిర్మించింది. ఇందులో భాగంగా రాకెట్ల పీహెచ్‌సీ నూతన భవనాల నిర్మాణానికి 1.84 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయగా అందులో 1.21 కోట్ల రూపాయలను భవన నిర్మాణానికి మిగిలిన 63 లక్షల రూపాయలు సామాగ్రి, ఇతరత్రా మౌళిక వసతులకు కేటాయించింది. ఆర్‌అండ్‌బీ శాఖ భవన సముదాయం నిర్మాణం పూర్తి చేయగా ప్రహరీగోడ నిర్మాణం ప్రారంభానికి నోచుకోలేదు. ప్రహరీగోడ నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నందున పీహెచ్‌సీ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించడంలేదని సమాచారం. 14 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ప్రహరీ నిర్మాణానికి కొత్తగా టెండర్లు పిలవడం జరిగిందని పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బీ అధికారులు ఏడాది కాలంగా చెబుతున్నప్పటికీ నేటికీ కార్యరూపం దాల్చలేదు.

శిథిలమైన డిస్పెన్సరీ భవనాల్లో కొనసాగుతున్న పీహెచ్‌సీ:

ప్రస్తుతం గ్రామంలోని శిథిలమైన డిస్పెన్సరీ ఇరుకు భవనంలో 24 గంటల పీహెచ్‌సీ నిర్వహిస్తున్నారు. గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వైద్యం కోసం వందలాదిగా వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు వైద్యులు, సిబ్బంది నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వివిధ విభాగాలకు ప్రత్యేకించి గదులు లేకపోవడంతో వైద్యం కోసం వచ్చిన రోగులు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన బల్లలపైనే మందులు, ఇతరత్రా సామాగ్రిని భద్రపర్చుకోవాల్సి వస్తోంది. రోగులకు ప్రాథమిక వైద్యం అందించే బెడ్లు సైతం అక్కడే ఏర్పాటు చేసుకోవాల్సి రావడంతో ఇటు రోగులతోపాటు, వైద్యులు, సిబ్బందికి కూడా ఇబ్బందులు తప్పడంలేదు. పీహెచ్‌సీలోకి నిత్యం విషకీటకాలైన పాములు, తేళ్లు వస్తుండటంతో వాటివల్ల ఎప్పుడు ఎవరికి హాని జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. వీలైనంత త్వరగా నూతన పీహెచ్‌సీ భవనాల నిర్మాణ పెండింగ్ పనులు పూర్తి చేసి పీహెచ్‌సీను అందులోకి మార్చేందుకు జిల్లా అధికారులు, ప్రభుత్వ పెద్దలు తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరాచేయాలి

జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి(కలెక్టరేట్) జనవరి 20, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

పూర్తి పారదర్శకతతో ఉచిత ఇసుకను సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాలులో జేసి అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డి ఎల్ ఎస్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ, నూతన ఉచిత ఇసుక పాలసీ-2024 నిబంధనల ప్రకారం జిల్లాలో ఇసుక తవ్వకం, రవాణా, సరఫరాలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీ, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో మండల స్థాయి ఇసుక కమిటీలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని సూచించారు. ప్రవాహాలకు ఆనుకుని ఉన్న గ్రామాల పరిధిలో వ్యక్తిగత వినియోగం కోసం మాన్యువల్ పద్ధతులు, ఎద్దుల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మనుషుల ద్వారా ఇసుక తవ్వకం, రవాణా చేయడానికి మాత్రమే అనుమతి ఉంటుందని, యంత్రాల ద్వారా తవ్వకం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక అవసరాల కోసం ఇసుక రవాణా చేయాలంటే ఆన్‌లైన్ ద్వారా లేదా గ్రామ సచివాలయాల ద్వారా ఉచిత రవాణా పర్మిట్లు పొందిన తరువాతనే రవాణా చేయాలని, అన్ని వాహనాలపై "ఉచిత ఇసుక రవాణా వాహనం" అనే బ్యానర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే ఇసుక సరఫరా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, అంతర రాష్ట్ర ఇసుక అక్రమ రవాణాను నిరోధించే మార్గాల్లో ఉన్న చెక్ పోస్టుల వద్ద పోలీసుల సమన్వయంతో కఠిన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా, అమ్మకాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జిల్లాలోఉన్న ఇసుక రీచ్‌లు, ఇసుక తవ్వకాల పరిస్థితులపై సమీక్షించారు. జిల్లాలో ఎక్కడా అక్రమ ఇసుక కార్యకలాపాలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేసి ప్రజలకు అవసరమైన మేరకు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జేసి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ పి. సువర్ణ, డీఎస్పీ విజయకుమార్, జిల్లా ఇసుక కమిటీ కన్వీనర్, గనులు మరియు భూగర్భ శాఖ అధికారి అమీర్ బాష, జిల్లా పంచాయతీ అధికారి వై. సమత, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి. వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి దేవి ఆత్మార్పణ దినోత్సవం

శ్రీవాసవి అమ్మవారిని దర్శించుకుంటున్న కందికుంట దంపతులు

కదిరి, జనవరి 20 ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల కుల దైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 102 కళశాలతో తిరు వీధుల గ్రామోత్సవం వైశులు ఘనంగా నిర్వహించారు. కన్యక పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎ త్తున పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరుపున కందికుంట వెంకట ప్రసాద్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం 6 గంటల నుంచి కళశాలను స్థాపించి మహిళలు లలిత సహస్రనామ పారాయనం చేస్తూ కుంకుమార్చన జరిపించారు. శ్రీ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాలాభిషేకం అనంతరం వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేసి, పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం పూజలు నిర్వహించి అనంతరం భక్తులు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట దంపతులు, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ సేవలు మరువలేనివి

అహుడ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న శివ నారాయణ్ శర్మకి ఘన సన్మానం

ఇన్చార్జి కలెక్టర్ కు జ్ఞాపికను అందజేస్తున్న అహుడ చైర్మన్ టి సి వరుణ్, అధికారులు

అనంతపురం, జనవరి 20 ప్రభాత వార్త

నగరంలోని అహుడ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మకి మంగళవారం అహుడా కార్యాలయంలో మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, అహుడ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ మాట్లాడుతూ ఇంఛార్జి జిల్లా కలెక్టర్,అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ బదిలీపై వెళ్లడం ఊహించలేదని, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నామని, ఆయన సేవలు మరువలేనివన్నారు. తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తో కలిసిమెలిసి పనిచేయడం జరిగిందని, ఇది తాను జీవితాంతం గుర్తించుకునే విషయమన్నారు. ప్రజలకు సేవ చేయడంలో శివ నారాయణ్ శర్మ ముందు వరుసలో ఉంటారని, అహుడ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని, రాష్ట్రస్థాయిలో అహుడ ప్రధానంగా ఎదిగిందన్నారు. అహుడకి మంచి ల్యాండ్ బ్యాంక్ వచ్చేలా చర్యలు తీసుకున్నారని, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్ శివ నారాయణ్ శర్మ మాట్లాడుతూ తాను అహుడ వైస్ చైర్మన్ గా పనిచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆ సమయంలో అధికారులు, సిబ్బంది అందరూ మంచిగా సహకారం అందించారని ఇందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతకుముందు చాలా తక్కువ టీంతో అహుడ ఉందని, ఐదారు నెలల కిందట కొత్తగా అధికారులు, సిబ్బంది వచ్చారని, ఛైర్మన్, సెక్రెటరీ, అందరూ తనకు చాలా చక్కగా సహకారం అందించారన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ కష్టపడి పనిచేయడం కొనసాగించాలని సూచించారు. అహుడలో పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అహుడలో వైస్ చైర్మన్ గా నారాయణ్ శర్మ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పరిపాలన, రెవెన్యూ పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇక్కడ నూతనంగా సిబ్బందిని నియమించారని, బిల్స్, స్టాఫ్ అరియర్స్ పరిష్కారం చేశారని, అహుడకి ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, జిల్లాలో రాష్ట్రంలోనే లేనివిధంగా ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు మంచి పేరు వచ్చిందని, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ నారాయణ్ శర్మకి శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి ఛైర్మన్, సెక్రెటరీ, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, డీఈ రేవంత్, ఈఈ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, అహుడ ప్లానింగ్ అధికారి కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటల రైతులు తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్

పుట్టపర్తి(కల్చరల్), జనవరి 20, ప్రభాతవార్త

జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్

శ్రీ సత్యసాయి జిల్లాలోని మామిడి తోటలు పూత దశలో ఉన్నందున.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో బూడిద తెగులు, తేనె మంచు పురుగు ఇతర చీడపీడలు సోకకుండా రైతులు అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో తగు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూడిద తెగులు సోకిన తోటల్లో పువ్వు కాడలపై బూడిద ఏర్పడి పిందెలు పడకపోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు హెక్సాకోనజోల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే తేనెమంచు పురుగు మరియు ఇతర రసంపీల్చే పురుగులు గమనించినట్లయితే ఇమిడాక్లోప్రైడ్ 0.5 మి.లీ. లేదా థయామెథాక్సామ్ 0.3 గ్రాములు లేదా ఎథిప్రోల్ 1.5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే పూత 75శాతం వరకు వికసించిన దశలో ఎలాంటి చీడపీడలు గమనించని పరిస్థితుల్లో మందులు పిచికారి చేయకూడదని స్పష్టంచేశారు. పిందెలు జొన్న గింజ, బఠాణీ లేదా గొలికాయ పరిమాణంలో ఉన్నప్పుడు రాలిపోతున్నట్లయితే ప్లానోఫిక్స్ 3 మి.లీ.ని 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే పాదుల్లో తేమను గమనించి అవసరమైతే ఒక అరతడి ఇవ్వాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన శాఖ సూచనలను పాటిస్తూ రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పంటను కాపాడుకోవాలని ఆయన కోరారు.

సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సమావేశంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ , సహచర ఎమ్మెల్యేలతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జనవరి 20 ప్రభాతవార్త

తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు అధ్యక్షతన నిర్వహించిన జీవోలు అమలుపై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మినారాయణ, దగ్గుపాటి వెంకట కృష్ణరెడ్డి, భాను ప్రకాష్, నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితోపాటు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన జీఓ 127, 311, 85 అమలుపై సమీక్ష నిర్వహించారు. జీఓ అమలు, స్థితిగతులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య శాఖ పథకాల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. ప్రజా రోగ్య లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

సారెను తలపై తీసుకొస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , పూర్ణాహుతిలో పూజా సామాగ్రి సమర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్త చెరువు/బుక్కపట్నం /పుట్టపర్తి , జనవరి 20, ప్రభాతవార్త

త్యాగాలకు ప్రతీక వాసవీ మాత శ్రీకన్యకా పరమేశ్వరి అని మాజీమంత్రి డాక్టర్ పల్లెరఘునాథ్‌రెడ్డి కొనియాడారు. ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకల్లో భాగంగా కొత్తచెరువు, బుక్కపట్నం ,పుట్టపర్తిలోని శ్రీవాసవికన్యకా పరమేశ్వరి ఆలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,ఈరోజు వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవసందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో ఘనంగా ఆత్మార్పణ వేడుకలను జరుపుకొంటున్నారన్నారు. ఆర్యవైశ్యుల కుటుంబములో జన్మించిన మహిళా అయిన వాసవినీ విష్ణువర్ధనరాజు అనేరాజు బలవంతంగా కన్యకా పరమేశ్వరుని పెళ్లి చేసుకోవాలన్నప్పుడు తన వల్ల ఎవరు ఇబ్బంది పడకూడదని కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ చేసి చరిత్రలో నిలిచిపోయిందని దానికి గుర్తుగా ఈ వేడుకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు .ఈ వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు. ఈ మూడు దేవాలయాల్లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ఆర్య వైశ్యుల సంఘం నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పూల మాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు ఆర్య వైశ్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ కుమార్ , ఆర్య వైశ్యుల సంఘం నాయకులు వెంకటనారాయణ,పార్థ,విశ్వనాథ్,మల్లికార్జున మహేష్ ప్రకాష్ రాజా,మధు నవీన్ నాగేంద్రతో పాటు కూటమిపార్టీలనాయకులు సామకూటి ఆదినారాయణ సాలక్క గారి వాణి, సాలక్క గారి శ్రీనివాసులు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, కేశాపురం వెంకటేష్, లక్ష్మీనారాయణ రెడ్డి బుక్క పట్నం మండల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోటా సత్యం , ప్రవీణ్ కుమార్ , అంబటి మధుబాబు , తెల్లం సుధాకర్ ,వినయ్ ,శ్రీధర్ ,కూటమి పార్టీల నాయకులు చెన్నకేశవ, గంగాధర్ ,ఎర్ర కేశవ మంజు ,సాయి మారుతి శ్రీనివాసులు, పుట్టపర్తిలో ఆర్య వైశ్యుల సంఘం నాయకులు విఎల్ ఎన్ మూర్తి,రిటైర్డ్ తహసీల్దార్ గుప్తా ,నాగార్జున ,చంద్ర ,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ బాలును పరామర్శించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి బుక్కపట్నం మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాలు తీవ్ర అనారోగ్యానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న అతన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మంగళవారం ఆ నివాసానికి వెళ్లి పరామర్శించారు. బాలు ఆరోగ్య పరిస్థితి మాజీ మంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. మంచి ఆహారాన్ని తీసుకొని సకాలంలో తగిన వైద్య మందులను వేసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని ఆరోగ్య జీవితం పొందాలని కోరారు. మాజీ మంత్రి తో పాటు బుక్క పట్నం మండలానికి చెందిన టిడిపి నాయకులు కూటమి పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఆరోగ్య సంరక్షణ ప్రధానం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ జనవరి 20 ప్రభాతవార్త

మెగా వైద్య శిబిరం ప్రారంభించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఉద్యోగుల మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విధి నిర్వహణలో రెవెన్యూ మరియు సర్వే ఉద్యోగులు ఎన్నోఒత్తిళ్లకుగురవుతున్నారని అలాంటి వారి కోసం ఆరోగ్య సంరక్షణ ప్రధానమని భావించి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ మరియు సర్వే ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణన్ నారాయణ శర్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన వివిధ వైద్య పరీక్షల విభాగాలను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగులకు ఆరోగ్య సంరక్షణ చాలా ముఖ్యమని శారీరక , మానసిక శ్రేయస్సుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానోదోహదపడతాయని గుర్తించి రెవెన్యూ మరియు సర్వేఉద్యోగులకోసంప్రత్యేకంగా మూడు రోజులపాటు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు రెవెన్యూ శాఖల సమన్వయ సహకారాలతో ఈకార్యక్రమంనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19 నుండి 21 వరకు నిష్ణాతులైన డాక్టర్లతో ప్రాథమిక స్థాయిలో వచ్చే వ్యాధులను నిర్ధారణ చేసే విధంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ మ